ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

మేడ్చల్ కలెక్టరేట్,జూన్ 24: ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 121 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. నాగారంలో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలపై 10,దమ్మాయిగూడలో 4వినతులు వచ్చినట్లు కమిషనర్లు రాజేందర్‌కుమార్, రాజమల్లయ్య తెలిపారు.

● **మల్కాజిగిరి:** అల్వాల్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని బీజేపీ మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటేశ్ కోరారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో డీసీ శ్రీనివాస్ రెడ్డిని కలిసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ నర్సింహారెడ్డి, స్వామినారాయణ, సాంబయ్య, నాయకులు మల్లికార్జున్ యాదవ్, అజిత్, సాయి, జేఏసీ సురేందర్ రెడ్డి, ఆనంద్, జస్వంత్, ప్రదీప్, రమేష్, సుజాత, పద్మిని పాల్గొన్నారు.

● **ఉప్పల్:** మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజీ బోర్డు ఆధ్వర్యంలో ఉప్పల్ బీరప్పగడ్డలోని కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్ పలు ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో 15 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రజినీకాంత్‌రెడ్డి, మేనేజర్లు సత్యనారాయణ, అసిఫ్‌ఆలీ, రవీందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో....

ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు విభాగాల అధికారులతో చర్చించి, తక్షణ పరిష్కార చర్యలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, డీఈ చందన, డీపీఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

● **కాప్రా:** కాప్రాసర్కిల్ కార్యాలయంలో రెండు ఫిర్యాదులందాయి. నాచారం డివిజన్‌లో విచ్చలవిడిగా అక్రమకట్టడాలు వెలుస్తున్నాయని నాచారం నివాసి వి.మహేష్ ఫిర్యాదు చేశారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో విరిగిపడిన చెట్లను హార్టికల్చర్ అధికారులు తక్షణం తొలగించాలని కాలనీ నివాసి కే.జీ. శ్రీకన్నయ్య ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిలాల్, ఎలక్ట్రికల్ విభాగం డీఈఈ రవీంద్ర, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్, వాల్యుయేషన్ అధికారి షాబుద్దీన్, ప్రాజెక్టు అధికారి దామోదర్‌రెడ్డి, ఎంటమాలజీ అసిస్టెంట్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● **బోడుప్పల్:** మున్సిపల్ కార్యాలయంలో మేయర్ బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 11దరఖాస్తు లు అందాయి. ఇంజనీరింగ్7,విద్యుత్ 2,జలమండలి1, రెవెన్యూ విభాగానికి చెందిన సమస్యలు1 మొత్తం11 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆర్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్, జలమండలి, రెవిన్యూ, ఇరిగేషన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● **పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణితో వివిధ విభాగాలకు చెందిన 33 దరఖాస్తులు అందినట్లు కమిషనర్ త్రిలేశ్వర్‌రావు తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత విభాగాలకు చెందిన అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు


జలమండలి కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జీఎం సంతోష్‌కుమార్

వినతులను స్వీకరించిన అధికారులు

బోడుప్పల్ ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

అలియాబాద్, శామీర్‌పేట గ్రామాలకు సాగునీటిని వదులుతున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు

శామీర్‌పేట, జూన్ 24: రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుండి పని చేస్తానని ఎంపీపీ ఎల్లూభాయిబాబు అన్నారు. శామీర్‌పేట చెరువు నుంచి కాళేశ్వర్ ప్రాజెక్టు శాఖ ద్వారా సాగునీటిని సోమవారం వదిలారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారంతో సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కాళేశ్వరం అధికారులతో సహకారంతో శామీర్‌పేట, అలియాబాద్ గ్రామాల్లోన్ని 11 వేల ఎకరాలకు సాగునీటిని వదిలినట్లు తెలిపారు. సకాలంలో రైతులు పంటలను వేసి అధికారుల సలహాలు, సూచనల మేరకు వ్యవసాయం చేసి లాభాలను గడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిబాబా, కాళేశ్వరం ఏఈ రాజసింగ్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్ భూమిరెడ్డి, కట్టమైసమ్మ కమిటీ చైర్మన్ అశోక్, రైతులు సంజీవరెడ్డి, రాములు, కిషన్, మల్లేశ్, భాస్కర్‌రెడ్డి, బాలయ్య, మధు, రమేశ్‌పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 24 : ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 5వ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీలో కొలువైయున్న శ్రీ పోచమ్మ ఆలయాని కాలనీలోని రోడ్డు నంబర్ 3లో సుమారు రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణానికి సోమవారం చైర్మన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆర్చి నిర్మాణ దాత కొండయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు లావణ్య, సుమిత్ర, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ ఆర్చి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మహిళలకు ఉచితంగా ఉపాధి శిక్షణ కోర్సులు

కాప్రా, జూన్ 24: స్వచ్ఛంద సంస్థలు మహిళలకు ఉచితంగా ఉపాధి కోర్సులు నిర్వహించడం అభినందనీయమని వినూత్న సొల్యూషన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నామిని వెంకట్ అన్నారు. కాప్రాడివిజన్ సాయిరాంనగర్‌లో సాహితీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఉచితంగా ఉపాధి శిక్షణ పొందేందుకు గాను నిర్వహించే టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి నామిని వెంకట్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ నిత్యానంద, శిక్షకులు హరిత, శిరీష, శ్రీదేవి, అబ్రహం,మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

శామీర్‌పేట,జూన్24: విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో వసంతకుమారి అన్నారు. మండల స్థాయి సెలక్షన్స్ సోమవారం శామీర్‌పేటలోని మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి (మూడు స్థాయిల్లో) జరుగుతుందన్నారు. ఈ రోజు మండల స్థాయిలో నిర్వహించిన సెలక్షన్స్‌కు ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని 9 బాలికలు, 7 మంది బాలురు పాల్గొనగా పలు రకాల పోటీలు నిర్వహించి సెలక్షన్స్ చేట్టారు. సెలక్షన్స్ అయిన వారిని జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ప్రధానోపాధ్యాయుడు వేణు, పీడీ సునీల్‌బాబు, పీఈటీలు వెంకట్‌నారాయణ, సత్తిరెడ్డి, గోపాల్‌చారి, రాధిక, స్వేత, వరలక్ష్మి, విద్యార్థులు ఉన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకుసాగాలి: ఎమ్మెల్యే

గాంధీ విగ్రహ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న నెహ్రూనగర్ కాలనీవాసులు

ఉప్పల్, జూన్ 24 : దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల స్ఫూర్తితో ముందుకుసాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ గాంధీ విగ్రహం పునర్నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు పనులు చేస్తామన్నారు. ఉప్పల్ గ్రామపెద్దల సహకారంతో ఉప్పల్ అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తామన్నారు. గతంలో తొలగించిన గాంధీ విగ్రహం మళ్లీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉప్పల్‌కు దిక్సూచిగా ఉన్న గాంధీ విగ్రహ పనులు సత్వరం పూర్తిచేసేవిధంగా చూస్తామన్నారు. ఉప్పల్‌లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శివారెడ్డి, హన్మంతరెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, మహేందర్, అర్జున్, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, అర్జున్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కిశోర్, నిరంజన్, కిరణ్, ఐలేష్, మహిళ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

రామంతాపూర్ : రామంతాపూర్ డివిజన్‌లోని నెహ్రూనగర్ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు జి. నర్సింగ్‌రావు,కృష్ణముదిరాజ్,కొంపల్లి ఉపేందర్,తూటి నర్సింహ,బాలకృష్ణగౌడ్,రాము, సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్యం, వాస్తు ఉచితంగా శిక్షణ తరగతులు

రామంతాపూర్,జూన్ 24: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్స్ ఆధ్వర్యంలో వివేక్‌నగర్ విద్యారణ్య స్కూల్‌లో జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ కోర్సులను జూలై 7 నుంచి ప్రారంభం చేస్తున్నట్లు కోర్డినేటర్ నారవరం చంద్రశేఖర్ చారి తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్స్ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్939625 5889ను సంప్రదించాలన్నారు.

టోరెంట్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 25-06-2024
ప్రకటన
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No. 82, EFS & T (FOR.1) తేది: 01-06-2024 ప్రకారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ డివిజన్‌లోని లక్ష్మాపూర్ ఆర్ఎఫ్‌లలో 0.0379 హెక్టార్ల అటవీ భూమిని లక్ష్మాపూర్ నుండి కరకపట్ల పారిశ్రామిక ప్రాంతానికి రోడ్డు వెంబడి వేయబడు సహజ వాయువు స్టీల్ పైప్ లైన్ కోసం M/s. టోరెంట్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మొదటి దశ అనుమతి ఇవ్వబడింది.
వివరాల కోసం అటవీ శాఖ వెబ్‌సైట్ http://parivesh.nic.in/ప్రతిపాదన సంఖ్య చూడగలరు SW/115122/2023 తేది: 19-04-2023.

వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 24: వ్యాధుల నియంత్రణకు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులకు సూచించారు. వెక్టార్ వ్యాధుల నివారణ, దోమల నియంత్రణపై సోమవారం జిల్లా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల లార్వాల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మలేరియా, డెంగీలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా జరగాలి

పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, జూన్ 24: పారిశుధ్యం పనులు సక్రమంగా జరగాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో పారిశుధ్య పనుల నిర్వహణపై కార్మికులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పది రోజుల పాటు శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ జరుగుతుందన్నారు. రోజు పారిశుధ్య పనుల నిర్వహణ, కార్మికుల పనితీరును అధికారులు పరిశీలిస్తారన్నారు. రోడ్ల ఊడ్చిన తర్వాత చెత్తను ఆటో ట్రాలీలో తరలించి రాంకీ వాహనాలలోనికి ఎత్తాలని అన్నారు. సెషల్ డ్రైవ్‌లో ఉత్తమ ఫలితాలిస్తే నగరంలోని అన్ని డివిజన్‌లలో అమలుపరచడానికి గ్రేటర్ కమిషన్ చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ భరత్, రాజేందర్, మాధవి, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని దవాఖానకు జరిమానా

ఉప్పల్, జూన్ 24: ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సోమవారం తనిఖీలు చేశారు. పరిశుభ్రత, తగిన నిబంధనలు పాటించని దవాఖానకు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రూ.50 వేల జరిమానా విధించారు. ఆసుపత్రిలోని కిచెన్, వెంటిలేషన్, తదితర సౌకర్యాలు పరిశీలించారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

తనిఖీలు చేస్తున్న డీసీ ఆంజనేయులు

ఉప్పల్ ట్రాఫిక్ సీఐగా లక్ష్మీమాధవి

లక్ష్మీమాధవి

ఉప్పల్, జూన్ 24 : ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా లక్ష్మీమాధవి నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఉప్పల్‌లోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

సర్కారు భూముల రక్షణే ధ్యేయం

అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది

జవహర్‌నగర్, జూన్ 24: సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, అక్రమ కట్టడాలను సహించబోమని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు.సోమవారం కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ సిబ్బంది సాయంతో కూల్చివేశారు. కార్యక్రమంలో కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి మహిళలకు న్యాయం చేయాలి

మల్కాజిగిరి, జూన్ 24: ఆదివాసి గిరిజన మహిళకు న్యాయం చేయాలని గద్దర్ ఆభిమాన సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు సీఎల్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అల్వాల్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సీఎల్ యాదగిరి మాట్లాడుతూ కొల్లాపుర్ నియోజకవర్గంలో కొన్ని రోజుల క్రితం ఆదివాసి మహిళ ఈశ్వరమ్మపైన కొందరు అఘాయిత్యానికి పాల్పడడం సభ్యసమాజం సిగ్గుపడుతుందని అన్నారు. దళిత, గిరిజన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యలపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ వేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. దాడికిగురైన మహిళలకు ప్రభుత్వం న్యాయం చేయకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఉపాధికి ఊతం నైపుణ్యాల అభివృద్ధి

ఎన్‌టీటీ ప్రతినిధులతో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న మల్లారెడ్డి, వీసీ వీఎస్‌కే రెడ్డి

మేడ్చల్, జూన్ 24: విద్యార్థులు భావి జీవితంలో మెరుగైన ఉపాధి అవకాశాలను సాధించాలంటే నైపుణ్యాల వృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని మల్లారెడ్డి విద్యా సంస్థల వ్యవస్థాకుడు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం సోమవారం బహుళ జాతీయ సంస్థ ఎన్‌టీటీ డేటాతో ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు విద్యార్థులు విద్యార్థి స్థాయిలోనే కృషి చేయాలన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వైస్ ఛాన్స్‌లర్ వీఎస్‌కే రెడ్డి మాట్లాడుతూ ఎన్‌టీటీ డేటా సంస్థ ప్రస్తుతం సాఫ్ట్‌వేరు పరిశ్రమలో విరివిరిగా వినియోగిస్తున్న సేల్స్‌ఫోర్స్ సాంకేతికపై విద్యార్థులకు శిక్షణనిస్తుందన్నారు. ఇందుకోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించినట్టు తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఇచ్చే ఈ శిక్షణ వల్ల విద్యార్థులు అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ నియామక డీన్ ఆచార్య కైలాసరావు, ఇంజినీరింగ్ డీన్ రవీంద్ర, హెచ్‌వోడీలు తయ్యాబా, మీరావలి, నవీన్‌కుమార్, ఆనంద్, ఎన్‌టీటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యంకు పరామర్శ

మల్కాజిగిరి, జూన్ 24: బుద్దపూర్ణిమా ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య సోమవారం అల్వాల్‌లోని పంచశీల కాలనీలో నివసిస్తున్న ఎమ్మెల్యే సత్యం ఇంటికి వచ్చి భార్య రూపాదేవి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యంను ఆయన పరామర్శించారు.

ఘనంగా స్వామి వారి పల్లకీసేవ

కీసర, జూన్ 24: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. గర్భాలయంలో స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య తేనే, ఆవుపాలు, పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. శివభక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గర్భాలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న వేదపండితులు

ఉత్తమ ఫలితాలను సాధించాలి

విద్యార్థులకు బ్యాంగులు పంపిణీ చేస్తున్న సింజంట కంపెనీ యాజమన్యం

శామీర్‌పేట, జూన్ 24: ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదువుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామ పంచాయతీ వద్ద జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సింజంట ఇండియా కంపెనీ యాజమాన్యం సోమవారం బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు నర్సింగ్‌రావు, హరి శంకర్, మాజీ సర్పంచ్ శిల్పయాదగిరి, కంపెనీ ప్రతినిధులు సుందర్‌రెడ్డి, నారాయణబల్, అంజన, అలోక్, సుందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట నిలుపుకోవడంలో కేసీఆర్ ఆదర్శం

శామీర్‌పేట,జూన్ 24 : ఇచ్చిన మాటను నిలపెట్టుకోవటంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదర్శమని బీఆర్ఎస్ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకుడు ధారావత్ మహేశ్‌నాయక్ అన్నారు. సోమవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నేర్చుకోవాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2వేల నుంచి రూ.4016కి పెంచి, సకాలంలో అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలు గడుస్తున్నా హామీలను అమలు చేయకుండా విస్మరిస్తుందన్నారు. ఆసరా పింఛన్ పెంచకుంటే లక్షల మంది దివ్యాంగులతో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ఘట్‌కేసర్, జూన్ 24: ఘట్‌కేసర్ రైల్వే వంతెన పైనుంచి దూకిన బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అవుశాపూర్ సమీపంలోని వీబీఐటీ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న నాగమణి (19) ఘట్‌కేసర్‌లోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉంటున్నది. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ఘట్‌కేసర్‌లోని రైల్వే వంతెన పైకి ఎక్కి కిందకు దూకి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు తీవ్ర గాయాలైన ఆమెను ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దవాఖాన వైద్యులు ఆమెకు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీఐ రాహుల్ దేవ్‌కు ఉత్తమ అవార్డు

మల్కాజిగిరి, జూన్ 24: అత్యుత్తమ సేవలకుగాను అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవుకు ఉత్తమ అవార్డును అందజేశారు. సోమవారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న రాహుల్ దేవ్ ఉత్తమ పోలీసింగ్‌తో పాటు పలు కేసులను ఛేదించినందుగాకు ఉత్తమ అవార్డును సైబరాబాద్ కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ మాట్లాడుతూ అవార్డు రావడంతో మరింత ఉత్సాహంతో పనిచేస్తానని అన్నారు.

డి.నర్సింలు కుటుంబానికి రూ.6 వేలు ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్మన్ మధుకర్‌రెడ్డి

రైతులకు అండగా శామీర్‌పేట సొసైటీ

శామీర్‌పేట, జూన్ 24: సంఘం సభ్యులైన రైతులకు శామీర్‌పేట సొసైటీ వెన్నుదన్నుగా నిలుస్తుందని చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి అన్నారు. సంఘ సభ్యుడైన శామీర్‌పేట గ్రామానికి చెందిన నర్సింహ అకాల మృతి చెందాడు. దీంతో సంఘం తరపున రూ.6 వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, సీఈవో నర్సింలు, రైతులు పాల్గొన్నారు.